నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 18 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

# లాహిరి..లాహిరిలో..!

- కృష్ణమ్మ ఒడిలో బోటు షికారు ఆహ్లాదకరం
- రోప్ వే ద్వారా పాతాళగంగకు భక్తుల ప్రయాణం
- శని,ఆది,సోమవారంలో మల్లన్న క్షేత్రానికి పెరుగుతున్న భక్తుల రద్దీ
- పర్యాటకులకు సౌకర్యాలు కల్పిస్తున్న ఏపీ టూరిజం శాఖ


రోప్ వే లో పాతాళగంగకు చేరుకుంటున్న భక్తులు

4లో

# మేము మారము..!!

రథోత్సవంలో ఉద్రిక్తత
టీడీపీ,వైసీపీ వర్గీయుల మధ్య తోపులాట
ఇబ్బందులకు గురైన మహిళా భక్తులు

**కోసిగి మేజర్ న్యూస్:** శ్రీరేణుక యల్లమ్మవ్వ రథోత్సవంలో వైకాపా, టిడిపి నాయకులు మేము అంటే.. మేము అంటూ.. ఒకిరపై ఒకరు తోసుకోవడంతో స్వల్ప ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. రథోత్సవానికి వైకాపా నాయకులు, తెలుగుదేశం నాయకులు గుంపులు గుంపులుగా వచ్చి రథోత్సవంలో పాల్గొన్నారు. మిగతా 2లో

దేవాలయం దగ్గర ఇరుపార్టీ నాయకుల మధ్య తోపులాట


రేణుకా ఎల్లమవ్వ రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## సిఎస్ఆర్ నిధులతో
# జిల్లా అభివృద్ధి

- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్



ప్రభుత్వ ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన మంత్రి టీజీ భరత్, కలెక్టర్ రంజిత్ బాష, కోకాకోలా ప్రతినిధులు

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాం అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ తెలిపారు.సోమవారం స్థానిక బుధవారపేట, ఇందిరాగాంధీ నగర్ లో కోకా కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో పునరుద్ధరించిన అంగన్వాడి కేంద్రాలను కలెక్టర్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోకా కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో జిల్లాలో పలు రకాల అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. మల్టీ నేషనల్ కంపెనీలతో సమావేశమైన సందర్భాలలో కర్నూలు జిల్లాలో సిఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి పనులను చేపట్టాలని కోరామన్నారు. అందులో భాగంగానే కోకాకోలా బెవరేజెస్ కంపెనీ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధుల కింద 50 లక్షల రూపాయలతో పలు రకాల అభివృద్ధి పనులు చేశారన్నారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోఅదనంగా 2 మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు, అంగన్వాడి కేంద్రాల ఆధునికీకరణ పనులు చేశామన్నారు. రాయలసీమ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడ ఎక్కువ శాతం పరిశ్రమలు వచ్చేందుకు ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. మిగతా 2లో

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు
# రాష్ట్ర గవర్నర్‌కి ఆహ్వానం


రాష్ట్ర గవర్నర్కు లడ్డు ప్రసాదాలను అందజేస్తున్న ఈవో

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల క్షేత్రంలో ఈనెల 19 నుండి మార్చి 1 వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి.ఈ ఉత్సవాలకు పలువురు ప్రముఖులను ఆహ్వానించడం జరుగుతోంది.ఈ సందర్భంగా సోమవారం మిగతా 2లో

## శ్రీశైలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలకు
# సీఎం చంద్రబాబుకు ఆహ్వానం


సీఎంకు చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

6లో

## ప్రజా సమస్యలు,ఆర్.టి.ఐ పట్ల
# రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం..!!

- ప్రజా పరిష్కర వేదిక సమస్యలకు పరిష్కరం శూన్యం
- గడువు సమయం ఇంకా ఉందంటూ నిర్లక్ష్య సమాధానం
- ఆర్.టి.ఐ సమాచారం ఇవ్వకుండా వి.ఆర్.ఓ నిర్లక్ష్యంగా జాప్యం..
- అప్పిల్ చేసిన ఫలితం శూన్యం..
- తహశీల్దార్ మాటకు విలువ లేదా..?
- అంతా నా ఇష్టం అంటున్న వి.ఆర్.ఓ

6లో


వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయం దృశ్యం

# వైకాపా ప్రభుత్వానిది సోపు డబ్బా..

- ఆర్భాటమే తప్ప..అభివృద్ధి లేదు..
- కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి
- రూ.28.12 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** గత వైకాపా ప్రభుత్వానిది అంతా సోపు డబ్బానేనని ఆర్భాటమే తప్ప అభివృద్ధి చేసింది శూన్యమని రాష్ట్ర పరిశ్రమలు,ఫుడ్ ప్రాసెసింగ్,వాణిజ్య శాఖల మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం రూ.28.12కోట్ల అభివృద్ధి పనులకు మిగతా 2లో


పంప్‌హౌస్‌లో శిలాఫలకాన్ని అవిష్కరిస్తున్న మంత్రి టీజీ ,కలెక్టర్ రంజిత్ భాషా,బివై రామయ్య, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

## శ్రీశైలం మల్లన్న చెంతకు
# చేరుకోండిలా..!

- అటవీ మార్గంలో పాదయాత్రికులకు మెరుగైన సేవలు
- అటవీ మార్గంలో 12 ప్రాంతాల్లో భక్తులకు సేవలు
- మల్లన్నను చేరుకునేందుకు 47 కి.మీ
- అన్నీ శాఖల సమన్వయంతో భక్తులకు అడుగడుగున సేవలు
- శివనామస్మరణతో మారుమ్రోగనున్న నల్లమల
- అటవీ అధికారుల ఆంక్షల మధ్య సాగనున్న భక్తుల పాదయాత్ర

4లో


నల్లమల నాగలూటి వీరభద్రాలయం

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
పద్మావతి నగర్ శాఖ, డి.నెం.25-684-40బి, మెయిన్ రోడ్డు, పద్మావతి నగర్, నంద్యాల

అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2)/8(6)

రుణ గ్రహీత : శ్రీ కేశం శ్రీనివాసులు తండ్రి పేరు: చంద్రుడు, డి.నెం. 2-432, పెద్దకొట్టాల, నంద్యాల - 518502.
సహ-రుణ గ్రహీత : శ్రీమతి కేశం ఆది లక్ష్మి భర్త పేరు: కేశం శ్రీనివాసులు, డి.నెం. 2-432, పెద్దకొట్టాల, నంద్యాల - 518502.
కో-ఆబ్లిగెంట్ : శ్రీ దూదేకుల దస్తగిరి తండ్రి పేరు దూదేకుల సైదూభాయి, ఇ.నెం.4-314, మునిసిపల్ హైస్కూల్ రోడ్డు, నంద్యాల -518501 వారికి

సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు బకాయి పడిన మొత్తాన్ని రాబట్టుకొనుటకు శ్రీ కేశం శ్రీనివాసులుకి చెందిన ఆస్తి అమ్మకం.

సెక్యూర్డ్ క్రెడిటార్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పద్మావతి నగర్ శాఖ (27681), వారు నిర్దేశించిన సమయంలోగా బకాయిలను చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద **24.10.2024** తేదీ గల డిమాండ్ నోటీస్ జారీ చేశారు. నిర్దేశించిన కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6/8 తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి **16.01.2025**న స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా, బ్యాంక్‌కు బకాయి పడిన మొత్తాన్ని మీరు చెల్లించలేదు. అందువలన ఈనోటీస్ అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ ఇ-వేలం విధానం ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా దిగువ తెలిపిన ఆస్తిని విక్రయించేందుకు మాకు తప్పని సరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేది, సమయం మరియు ఇ-వేలం నిర్వహించే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడును.

అందువలన, అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ లోగా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాన్ని తదుపరి వడ్డీ, బ్యాంక్‌కు అయిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు మీరు చెల్లిస్తే చట్టంలోని సెక్షన్ 13(8) లో నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి ఎటువంటి తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకొన వచ్చును.

ఆస్తి షెడ్యూలు:

నంద్యాల జిల్లా, జిల్లా ఎస్ఆర్ఓ, నంద్యాల రెవెన్యూ హద్దులకు లోబడి, నంద్యాల ఎస్‌బిఐ కాలనీ, సర్వే నెం. 2307/4 పైకి డి.నం. 29/207/110-ఏ1 వద్ద శ్రీ కేశం శ్రీనివాసులుకు చెందిన 75.08 చ.గజాల విస్తీర్ణపు నివాసపు భూమి మరియు భవనం యావత్తు. హద్దులు: తూర్పు: 15 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర:నాయక్ స్థలం, ఉత్తరం: చాకలి మనోహర్ స్థలం, దక్షిణం: దండు సుబ్బరాయుడు స్థలం

తేది: 01.02.2025, ప్రదేశం:నంద్యాల అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

### శివరాత్రి బ్రహ్మోత్సవాలకు

# రాష్ట్ర గవర్నర్‌కి ఆహ్వానం

(మొదటి పేజి తరువాయి)

ఆంధ్ర రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ని శ్రీశైల దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.ఈ సందర్భంగా గవర్నరు వారికి వేద ఆశీర్వచనంతోశేషవస్త్రాలు, ప్రసాదాలు,శ్రీస్వామి అమ్మవార్ల చిత్రపటం అందజేశారు.

# అదుపుతప్పిన బొలెరో వాహనం..

### ఐదుగురు వ్యక్తులకు గాయాలు..

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు మండలంలోని మొలగవల్లి గ్రామం విండ్ పవర్ సబ్ స్టేషన్ సమీపంలో మొలగవల్లి గ్రామం నుండి కోసిగి ఎల్లమ్మ జాతరకు బయలుదేరిన కుటుంబం రోడ్డుపై కుక్క అడ్డుగా రావడంతో కుక్కను తప్పించబోయిన డ్రైవర్ అదుపుతప్పి పొలాల్లోకి దూసు కెళ్లింది.దీంతో బొలెరోలో ప్రయాణిస్తున్న కొండగారి సంజీవ రెడ్డి,శివ రామిరెడ్డి, నర్సిరెడ్డి,మురళి రెడ్డి,లక్ష్మి, రోజమ్మ, డ్రైవర్ మహిపాల్ రెడ్డి లకు గాయాలు అయ్యాయి.తీవ్రంగా గాయపడ్డ వారిని ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రి నుండి గుంతకల్లు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆలూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామన్నారు.



# మేము మారము..

(మొదటి పేజి తరువాయి)

రథోత్సవం గుడిదగ్గరకు చేరుకొనే సమయంలో అమ్మవారి దర్శనానికి రెండు వర్గాలు ఒక్కసారిగా దర్శనానికి వెళ్ళడానికి ప్రయత్నించారు. ఈ ప్రయత్నంలో వైకాపా, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తోపులాట చేయడంతో దేవాలయం ముందు ఉండే భక్తులకు చాలా ఇబ్బందిగా మారింది. కొంతమంది మహిళాభక్తులను ఇష్టానుసారంగా ఢీకొట్టి ప్రైవేటు స్థలాలలో తాకుతూ వెకిలిచేష్టలు చేయడం జరిగింది. దీనితో మహిళా భక్తులు ఏమిచేయలేక వారిపై ఆగ్రహం వ్యక్తంచేయడం జరిగింది. అయితే పోలీసులు అక్కడే ఉన్నా.. పరిస్థితి సద్దుమణగకపోవడంతో కొద్దివరకు ఉద్రిక్తవాతారవణం ఘర్షణలకు పాల్పడే అవకాశం కూడా కనిపించాయి. అయితే చివరికి ఇరుపార్టీ నాయకులు అమ్మవారిని దర్శించుకొని వెళ్ళిపోవడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. దీనితో రథోత్సవంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశాలు జారీచేసినా.. మేము మారము.. మేము ఇంతే.. దేవుడులేడు.. దేవాలయంలేదు..మా ఇష్టం.. అని ఇష్టానుసారంగా వ్యవహరించడంతో గ్రామ ప్రజలు, పెద్దలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే రాబోయే రోజులలో జాతరకు రావాలంటే భక్తులు భయపడే పరిస్థితి ఉంటుందని గ్రామస్తులు, పెద్దలు చర్చించుకుంటున్నారు. ఈ అలవాట్లను పూర్తిగా బంద్ చేయాలని పోలీసులను కోరుతున్నారు.

**జాతరలో దొంగలు హల్..చల్.. :** శ్రీరేణుక యల్లమ్మ జాతర దొంగలకు పెద్ద జాతరగా మారిపోయింది. జాతర దొంగల కొరకే అన్నట్లు దొంగలు హల్‌చల్ చేశారు. ఉదయం తెల్లవారుజాము నుండి భక్తుల నుండి వేలాది రూపాయలు దొంగతనాలు చేస్తూ దమ్ముంటే పట్టుకొండి అంటూ.. పట్టపగలే పోలీసులకు సవాలు విసిరారు. డబ్బులుతోపాటు బంగారు ఆభరణాలను కూడ వదలకుండా దొంగలు దొంగతనాలకు పాల్పడ్డారు. దొంగతనాలకు గురైన బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి పోలీసుల ముందు బోరున విలపించారు. దాదాపుగా ఒక్కరోజే లక్షల్లో డబ్బులు, ఆభరణాలు దొంగతనానికి గురైనట్లు బాధితులు విలేకర్లతో వాపోయారు. కొంతమంది డబ్బులులేక తమ సొంత గ్రామానికి వెళ్ళడానికి డబ్బులు లేవని కాయకష్టం చేసుకొని తమకున్న బంగారు ఆభరణాలును పోగొట్టుకున్నామని బాధితులు విలేకర్లముందు వాపోయారు.

# సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధి

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్రంలో ఇప్పటికే దాదాపు ఆరున్నర లక్షల కోట్ల పైన పెట్టుబడులు వచ్చాయ న్నారు. దాదాపు 5 సంవత్సరాల్లో చేయాల్సిన పనులు కేవ లం 8 నెలల్లోనే చేశామని,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు ఇచ్చిన స్ఫూర్తి కారణమనిఅన్నారు. సూపర్ 6లో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ కోకా కోలా బెవరేజెస్ కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధుల కింద 50 లక్షల రూపాయలతో ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని సదరం క్యాంప్, ఓపి విభాగం వద్ద 2 మినరల్ వాటర్ ప్లాంట్లు,2చెత్త సేకరణ ఎలెక్ట్రిక్ వాహ నాలను, అంగన్వాడి భవనాల పునరుద్ధరణ వంటి పలు రకాల అభివృద్ధి పనులను ప్రారం భించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.తొలుత మంత్రి,కలెక్టర్ బుధవార పేటలోని పునరుద్ధరించినఅంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభిం చి కాసేపు చిన్నారుల తో ముచ్చటించారు. అనంతరం కోకా కోలా కంపెనీ ఆధ్వర్యంలో సేల్స్ అండ్ మార్కెటింగ్, డిజి టల్ లిటరసీ అంశాల్లో శిక్షణ ఇచ్చిన విద్యార్థులకు, మహిళ లకు సర్టిఫికెట్లను అందజేశారు.కర్నూల్ ఆర్టీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబా బు, కోకా కోలా కంపెనీ మేనేజర్ ముకుంద్ త్రివేది, పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి..ఎస్సై సురేష్ బాబు

**పాములపాడు, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సురేష్ బాబు అన్నారు మండల పరిధిలోని ఇసుకల గ్రామంలో ప్రజలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పక ధరించాలి అన్నారు సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనం నడపరాదన్నారు బైక్ నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు హెల్మెట్ ధరించకపోవడంతో రోడ్డు ప్రమాదాలలో అనేకమంది మరణిస్తున్నారని గుర్తు చేశారు. సైబర్ క్రైమ్ నేరాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులపై క్లిక్ చేసేటప్పుడు జాగ్రత్తలు వహించాలన్నారు గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పరాదని లోన్లు ఇస్తామంటూ కాల్స్ వస్తుంటాయని వాటితో జాగ్రత్త వహించాలని సూచించారు. ఆటోలో పరిమితికి మించి ఎక్కరాదని సూచించారు మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులకు శిక్షలు పడే అవకాశం ఉందన్నారు.



# వైకాపా ప్రభుత్వానిది సోపు డబ్బా..

(మొదటి పేజి తరువాయి)

కలెక్టర్ రంజిత్‌భాషా,మేయర్ బివై రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కమీషనర్ ఎస్ రవీంద్రబాబుల తో కలిసి భూమి పూజ చేశారు. అశోక్‌నగర్ నీటి శుద్ధి కేంద్రం వద్ద 4.62కోట్లతో నీటి వ్యవస్థ నిర్వహణకు సంబంధించిన పర్యవేక్షక వ్యవస్థ, స్కాడా (సూపర్‌వైజరి కంట్రోల్ అండ్ డేటా అక్విజిషన్) రూ.1.5కోట్లతో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ద్వారా మంజూరైన మూడు శుభ్రత పనుల యంత్రాల వాహనాలు,రెండు చెత్త సేకరణ ఎలక్ట్రికల్ వాహనాలను ప్రారంభించారు. వాటితో పాటు జగన్నాథ గట్టు మీద ఉన్న ట్రిపుల్ ఐటికి, కల్లూరు ప్రాంతంలో వివిధ ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు వీకర్ సెక్షన్ కాలనీలోని పుచ్చలపల్లి సుందరయ్య పార్కు వద్ద రూ.22కోట్లతో 12 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ సంపు పంపింగ్ స్టేషన్ ఏర్పాటు వంటి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం గత ఐదేళ్లలో అభివృద్ధి కుంటు పడిందని ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన 8నెలల కాలంలోనే ఒక్కొక్కటిగా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కల్లూరు ప్రాంతంలో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు సంబంధించి గత ప్రభుత్వంలోనే నామమాత్రపు జీవో జారీ చేసి బడ్జెట్ లేకుండా టెండర్లు పిలవడం జరిగిందని విమర్శించారు. చిత్తశుద్ధితో నిజంగా కృషి చేసి ఉంటే ఈపాటికే పనులు పూర్తయ్యేవని అయితే గత ప్రభుత్వంలో అదేమీ జరగలేదన్నారు. నగరానికి చుట్టూ నదులు ఉన్నా నగర ప్రజలకు నీటి సమస్య తప్పలేదని దానితో పాటు నూతన కాలనీల ఏర్పాటుతో తాగునీటి సమస్య మరింత జఠిలమైందన్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి రూ.



స్కాడా గురించి మంత్రికి వివరిస్తున్న ఇంజనీరింగ్ అధికారులు

22కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే తాత్కాలిక వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అమలు చేస్తున్న విధంగానే భవిష్యత్తులో కర్నూలులో కూడా మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ వ్యవస్థ వల్ల నీటి ప్రవాహం,నీరు ఎక్కడెక్కడికి వెళుతుందో ఔట్‌ఫ్లో, ఇన్‌ఫ్లో, పైపుల లీకేజీ వంటి వివరాలను స్కాడా నిరంతర పర్యవేక్షణ చేయడం వల్ల వెంటనే తెలుసుకోవచ్చని తెలిపారు. వాటి ఫలితంగా రోజువారి తాగునీటి అవసరాలకు పరిష్కారం కనుక్కోవచ్చని వీటితో మంచి సత్ఫలితాలు వస్తాయని వివరించారు. నగర పరిధిలో మూడు నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య పరిష్కరించే బాధ్యత ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంపై ఉందని ఖచ్చితంగా పరిష్కరిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిం దన్నారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో దీర్ఘ కాలికంగా ఉన్న తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఆధునిక సాంకేతికతను నగరపాలక సంస్థ వినియోగించుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. వీటి ద్వారానే సమస్యలను వేగవంతంగా పూర్తి చేయడానికి వీలవుతుందన్నారు. మేయర్ బివై రామయ్య మాట్లాడుతూ నగరంలో తాగునీటి సమస్య చాలా ఇబ్బందిగా ఉందని స్కాడా వ్యవస్థను వినియోగించడం వల్ల ఆ సమస్య తప్పిందన్నారు. వీటి ద్వార శ్రమ లేకుండా నీటి వృథా లేకుండ చకచకా సులువుగా పనులు పరిష్కరించవచ్చన్నారు. ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ట్రిపుల్ ఐటి యూనివర్సిటీ తాగునీటి సౌకర్యం



శుభ్రత పనుల యంత్రాల వాహనాలను ప్రారంభిస్తున్న మంత్రి

కోసం రూ.22కోట్ల వ్యయంతో పనులను ప్రారంభించామన్నారు. గత ప్రభుత్వంలో పనులకు అనుమతులు మాత్రమే మంజూరు చేసి నిధులను విడుదల చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటిని తిరిగి ప్రారంభించిందని ఫలితంగా కల్లూరు వార్డులలో నెలకొన్న తాగునీటి సమస్యను నివారించగలిగామన్నారు. స్కాడా ఏర్పాటు వల్ల తాగునీటి ట్యాంకులను ఏ ట్యాంకు ద్వారా ఎంత నీరు వెళతుందో తెలుసుకోవడం సులువు అవుతుందన్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం గోరకల్లు రిజర్వాయర్ నుండి నీటి సరఫరా చేసుకోవాల్సిన అవసరం ఉందని వాటి కోసం ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. కమీషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని వాటిలో భాగంగా వీకర్ సెక్షన్ కాలనీలోని పుచ్చలపల్లి సుందరయ్య పార్కులో 12 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, సంపు పంపింగ్ నిర్మాణం వలన రా వాటర్‌ను శుద్ధి చేసి ట్రిపుల్ ఐటీకి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ట్రిపుల్ ఐటీకి 5 ఎంఎల్‌డి మిగిలిన 7 ఎంఎల్‌డి నీటిని కల్లూరు ప్రాంతంలోని పెద్దపాడు, ఎల్ పేట,వీకర్ సెక్షన్ కాలనీ తదితర కాలనీలకు నీటి సరఫరా చేసి కొంతవరకు నీటి కొరతను నివారించవచ్చన్నారు. వీటి నిర్మానం ఏడాదిన్నర లోపు పూర్తి అయితే నగర పరిధిలోని అన్ని వార్డులకు రోజు వారిగా నీరు అందించడానికి వీలు అవుతుందని వివరించారు. ఇప్పటికే పైపులు,యంత్రాలు వంటి సామాగ్రిని తెప్పించడ జరిగిందని త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, కార్పొరేటర్లు పరమేష్,రాజేశ్వరరెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, ఎంహెచ్ఓ డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి,ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, డిఈలు నరేష్, గంగాధర్,గిరిరాజు, మనోహర్ రెడ్డి,ఏఈలు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, వైష్ణవితదితరులు పాల్గొన్నారు.



ట్రిపుల్ ఐటి నీటి సరఫరా పనులకు శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

# కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి పరుచుకోవాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** వ్యక్తిగత, వృత్తిపరమైన నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలవాలని నారాయణ విద్యా సంస్థల క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ భాష సూచించారు. సోమవారం స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో జాతీయ స్థాయిలో సాఫ్ట్ స్కిల్స్ మెగా యాక్టివిటి మేళాను ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజిఎం అన్వర్ భాష,రీజనల్ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ ప్రకాష్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మెగా మేళాను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను శిక్షకుల దగ్గర స్పష్టంగా సాధన చేసి వాటిని సరైన పద్ధతిలో బహిర్గతం చేయడంలో నైపుణ్యం పొందాలన్నారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఉద్యోగం,వ్యక్తిగతం,ఆర్థికం ఏ విభాగంలోనైనా రాణించాలంటే నైపుణ్యాలు మెరుగ్గా ఉండాలన్నారు. తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను అనువదించుకొని తమకు నచ్చిన వ్యక్తులు,దేశ నాయకుల చిత్ర పటాలతో ప్రదరించి విద్యార్థులు వివరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ షైనీ పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అన్వర్ భాష

# సూపర్ సిక్స్..సూపర్ ఫ్లాప్..కార్యక్రమాన్ని జయప్రదం చేయండి


మాట్లాడుతున్న నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిలానీ బాష

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ జిలాని భాష పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వాటిని వెంటనే అమలు చేయాలని ఏపి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి ఆదేశాల మేరకు నేడు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్లేట్లు, గరిటలతో శబ్దం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అసెంబ్లీ నియోజకవర్గాల కోఆర్డినేటర్లు,అనుబంధ సంస్థల నాయకులు,సిటీ కాంగ్రెస్ కమిటీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొనాల న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బతుకన్న, మైనార్టీ డిపార్ట్‌మెంట్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజాహుస్సేన్,నాయకులు అనంతరత్నం మాదిగ,ఖాద్రి పాషా,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆప్కాస్‌లోనే కొనసాగించాలి

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంచార్జ్ ఏఈ, అటెండర్లను ఆప్కాస్‌లోనే కొనసాగించాలని హౌసింగ్ డిపార్ట్‌మెంట్ జిల్లా అధ్యక్షులు నేనావత్ రాము నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని హౌసింగ్ కార్యాలయంలో మాట్లాడుతూ కొన్ని ప్రముఖ దినపత్రికలలో ఆప్కాస్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని ప్రైవేటు ఏజెన్సీ వ్యవస్థకు అప్పజెప్పాలని కూటమి ప్రభుత్వం ఆలోచనలో ఉందని వార్తలు రావడంతో ఆప్కాస్‌లో పనిచేస్తున్న హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌లో దాదాపు 2500మంది ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారని ప్రైవేటు ఏజెన్సీలు వద్ద మాకు ఆప్కాసే ముద్దు ఆప్కాస్‌లోనే కంటిన్యూ చేయలని లేదా హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌కు అనుసంధానం చేస్తూ జీతాలు హౌసింగ్ డిపార్ట్‌మెంట్ నుంచే అందచేయాలని కోరారు. అలాగే మా పనిని గుర్తించి జీతాలు కూడా పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్తన్న,సుగుణమ్మ, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న హౌసింగ్ డిపార్ట్‌మెంట్ జిల్లా అధ్యక్షులు రాము నాయక్

# మురాళ్లపల్లెలో దేవాలయాల ప్రథమ వార్షికోత్సవం

**చాగలమర్రి మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలం పరిధిలోని మూడురాళ్లపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర, ఆంజనేయ, సాయిబాబా, ప్రథమ వార్షికోత్సవం నేడు ఘనంగా నిర్వహించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ గణపతి, శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ సాయి బాబా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా న్యూ క్యాటగిరి విభాగం ఒంగోలు జాతి వృషభరాశుల, బండ లాగు పోటీలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు మొదటి బహుమతి 125 ఇంజన్ సామర్థ్యం కలిగిన హొండా చైన్ మోటార్ సైకిల్ ను ప్రముఖ వ్యాపారవేత్త, చక్రం సంస్థల అధినేత ముల్లా షబీర్ అహ్మద్, రెండవ బహుమతి 100 సామర్థ్యం కలిగిన హొండా చైన్ మోటార్ సైకిల్ ను, మూడవ బహుమతి 40 వేల రూపాయలను మోహన్ రెడ్డి రామాంజనేయులు రెడ్డిలు ఇవ్వగా, నాలుగో బహుమతి 30 వేల రూపాయలు వెంకట మోహన్ రెడ్డి మధురై పల్లె ఐదవ బహుమతి 20000 రూపాయలు సూర్యనారాయణ రెడ్డి ఎంఈఓ, ఆరవ బహుమతి 15 వేల రూపాయలు శ్రీనివాస్ రెడ్డి ప్రొద్దుటూరు, బహుమతి లను ఇవ్వడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. కావున న్యూ క్యాటగిరి బండలాగుడు పోటీల్లో పాల్గొనదలచిన వారు విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు కోరారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండలంలోని బాస్కరాపురం గ్రామంలో ప్రకాశం అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గోవింద్ మృతుడు ప్రకాశం పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు. గోవింద్ ఆధ్వర్యంలో మృతి చెందిన ప్రకాశం కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయం సర్పంచ్ యూత్ రూ.5 వేలు, గ్రామానికి చెందిన బోయ జయరాముడు రూ.5 వేలు ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. అనంతరం సర్పంచ్ గోవింద్ మాట్లాడుతూ భయపడవద్దని, ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం రావాల్సి ఉంటే అవి అందేలా చూస్తామని అన్నారు. ఈయన వెంట పుల్లయ్య, నరసింహ, ధర్మన్న, అంకన్న, తదితరులు ఉన్నారు.

# ఆటల్లో ఆణిముత్యాలు

**చాగలమర్రి: మేజర్ న్యూస్ :** మండలంలోని ముత్యాలపాడు బర్డ్స్ ప్రైవేటు పాఠశాలకు చెందిన గ్రామీణ విద్యార్థులు బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబరచి జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రాణిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పెద్దగా కనిపించని బాక్సింగ్ క్రీడలో విశేష ప్రతిభ చూపుతున్నారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ చూపుతూ క్రీడల్లో ప్రత్యేక తర్ఫీదు ఇవ్వడంతో వివిధ స్థాయుల్లో రాణిస్తున్నారు.



హర్మన్


రాజకుమారి

**జాతీయస్థాయి పతకమే లక్ష్యం :** ముత్యాలపాడు బర్డ్స్ వొకేషన్‌లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న హర్మన్ బాక్సింగ్ క్రీడలో రాణిస్తున్నాడు. చాగలమర్రి పట్టణానికి చెందిన అల్లాబకాష్, షబానా అజ్మీ దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణలో తర్ఫీదు తీసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పతకాలు సాధిస్తున్నాడు. 2024 అక్టోబరులో నంద్యాలలో రామకృష్ణ డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో బాక్సింగ్ విభాగంలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయిలో 2024 నవంబరులో మచిలీపట్నంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో రజత పతకం సాధించారు. జాతీయస్థాయిలో రాణించడమే తన లక్ష్యమని హర్మన్ చెబుతున్నారు.

**పోలీసు అధికారినవుతా :** రుద్రవరం మండల కేంద్రానికి చెందిన చెందిన వెంకటేశ్వర్లు, వరాలు దంపతులు వ్యవసాయమే వృత్తిగా జీవిస్తున్నారు. వీరి కుమార్తె రాజకుమారి ముత్యాలపాడు సమీపంలోని బర్డ్స్ పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యనభ్యసిస్తోంది. రాజకుమారి విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ చూపుతూ జిల్లా, రాష్ట్రస్థాయిల్లో రాణిస్తోంది. 2024 అక్టోబరులో నంద్యాలలోని ఎస్పీజీ పాఠశాలలో జరి గిన జిల్లాస్థాయి బాక్సింగ్ క్రీడల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. రాష్ట్రస్థాయిలో నవంబరులో మచిలీపట్నంలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపారు. పలువురితో తలపడి మూడో స్థానంలో కాంస్య పతకం సాధించింది. జాతీయస్థాయిలో రాణించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా శిక్షణ తీసుకుం టోంది. పోలీసు విభాగంలో చేరాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు బాలిక చెబుతోంది.

# మినుము నూర్పిడి యంత్రం కింద పడి కూలి మృతి

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మినిమ పంట నూర్పిడికి కూలి పనికెళ్లిన మిద్దె వెంకటరమణ (40) అనే కూలి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది ఎస్సై సురేష్ బాబు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని ఇస్కాల గ్రామంలో మిద్దె వెంకటరమణ ఈనెల 16న మినుము నూర్పిడి పనికి తోటి కూలీలతో కలిసి వెళ్ళాడు గ్రామానికి చెందిన పుల్లయ్య అనే రైతు పొలంలోకి మినుము నూర్పిడి యంత్రం వెళ్తుండగా పొలం గట్టుపై అదుపుతప్పి బోల్తా పడింది ఈ ప్రమాదంలో యంత్రంపై కూర్చున్న వెంకటరమణ మిషన్ కింద పడి గాయాలపాలయ్యాడు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోల్పోలేక సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు మృతదేహాన్ని పంచనామ నిర్వహించి బంధువులకు అప్పగించారు మృతుడికి భార్య మరియమ్మ ఒక కుమారుడు కూతురు ఉన్నారు భార్య ఫిర్యాదు మేరకు డ్రైవర్ డ్రైవర్ రమేష్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు

# శ్రీశైలం రామయ్య టర్నింగ్ వద్ద బస్సు,కారు ఢీ

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం టోల్ గేట్ సమీపంలోని రామయ్య టర్నింగ్ వద్ద సోమవారం ఉదయం తెలంగాణ ఆర్టీసీ బస్సు,కారు ప్రమాదవశాత్తు ఢీకొన్నాయి. మహబూబ్ నగర్ డీపోకు చెందిన ఆర్టీసీ బస్సు,కారు ఢీకొన్న ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే వారిని దేవస్థానం వైద్యశాలకు తరలించి చికిత్సలు అందజేశారు.కాగా భక్తులు ప్రయాణిస్తున్న కారులో ఎయిర్ బెలూన్స్ అన్ని ఓపెన్ కావడంతో ప్రాణాపాయం తప్పిం దని వారు తెలిపారు.




# 19న హ్యాండ్ బాల్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** ఈ నెల 19వ తేదీన సీనియర్ మహిళలు,జూనియర్స్ బాలుర ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలను నంద్యాల జిల్లా ఆర్జీఎం కళాశాల క్రీడామైదానంలో సోమవారం ఉదయం 10గంటలకు నిర్వహించినట్లు హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి డాక్టర్ రుద్రారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో జూనియర్ బాలురకు 1-1-2025తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డుతో హాజరు కావాలని కోరారు. వివరాలకు 9940222232,7013111743 లను సంప్రదించాలన్నారు.

# క్వింటం రూ.23,555లు పలికిన వాము

**కర్నూలు టౌన్, మేజర్ న్యూస్ :** కర్నూలులోని వ్యవసాయ మార్కెట్‌లో పంట ఉత్పత్తుల ధరలు బాగా ఉన్నాయి. సోమవారం వాము క్వింటం రూ.23,555లు పలికింది. వాము 236 లాట్లు రాగా 1366సంచులు మార్కెట్‌కు రైతులు తీసుకువచ్చారు. వేరుశనగ కాయలు 100లాట్లు రాగా 2030సంచులు వచ్చాయి. వేరుశనగకాయలు కనిష్ట ధర రూ.4519లు కాగా మధ్యస్థ ధర రూ.5629లు పలికింది. కందులు క్వింటం ధర రూ.7611లు పలుకగా 317లాట్లు రాగా 3742సంచులను రైతులు మార్కెట్‌కు తీసుకొచ్చారు. ఆరుగాలం శ్రమించి పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరలను కల్పిస్తుంది.

సూర్య



# శ్రీశైల మల్లన్న చెంతకు చేరుకోండిలా..!

నల్లమల అటవీ ప్రాంతంలో ప్రసిద్ధ శైవక్షేత్రం ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలంలో వెలిసిన శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు భక్తులు వ్యయప్రయాలతో కాలినడకన శివరాత్రికి బయలు దేరుతారు. శివరాత్రి పర్వదినం సమీపిస్తుండ ండంతో ఇప్పటికే శివమాల ధరించిన స్వాములతో పాటు భక్తులు శివరాత్రి నాడు ముక్కంటేశుని దర్శించుకునేందుకు పాదయాత్రకు సిద్ధ మవుతున్నారు. నంద్యాల జిల్లాలో ప్రసిద్ధ శైవక్షేత్రమైన శ్రీశైలం క్షేత్రాన్ని చేరుకునేందుకు హర హర మహాదేవా శంభోశంకరా అంటూ భక్తులు నల్లమల అడవుల్లో కొండగుట్ట ల మధ్య , మెలికలు తిరుగుతూ, దట్టమైన అడవీ మార్గం లో కాలినడక సాగిస్తు మము బ్రోవవా అంటూ పరమేశ్వరుడి దివ్యదామమైె శ్రీశైల శైవ క్షేత్రాన్ని చేరు కుంటారు. మహాశివరాత్రి లింగోద్భవ సమయానికి చేరుకొని ఆ మహాశివ లింగాన్ని దర్శించుకునేందుకు అష్టకష్టాలను మరిచి అధ్యాత్మిక తన్మయంతో భక్తులు శ్రీశైలాన్ని చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతారు. ప్రతి ఏడాది లక్షలాది మంది భక్తులు , శివస్వాములు నల్లమల అం దాలను తిలకిస్తు , పచ్చచెట్లు, పర్యావరణాన్ని, స్వచ్ఛమైన వాతావరణాన్ని ఆస్వా దిస్తు కొండలు, చెట్లు పెకలిల్లేలా శివనామస్మరణ చేసుకుంటూ పాదయాత్రగా వెళ్తారు.

**శ్రీశైల క్షేత్రాన్ని ఇలా చేరుకోవాలి :** నంద్యాల జిల్లా నల్లమల అడవిలో కొండ శిఖరాల మధ్య వెలిసిన ముక్కటేశుని చేరుకోవాలంటే ఆత్మకూరు రావాల్సిందే. ఆత్మకూరుకు 7 కి.మీ దూరంలో ఉన్న వెంకటాపురం(పిన్నాపురం)కు రోడ్డు మార్గం ద్వారా చేరుకోవాలి. వెంకటాపురం గ్రామం నుంచి అడవి మార్గంలో పాదయాత్ర మొదలవుతుంది. ఇక్కడి నుంచి 6 కి.మీ నడక సాగిస్తే గోసాయికట్ట వీరాంజనేయస్వామి గుడి చేరుకుంటారు. అక్కడి నుంచి 9 కి.మీ వెళ్తే శ్రీశైల క్షేత్రం ముఖద్వారంగా పిలువబడే నాగలూటి వీరభద్రస్వామి దేవాలయం చేరుకుంటారు. ఇక్కడి భక్తులకు తాగునీరు, భోజ నవసతి, విశ్రాంతి తీసుకుంటారు. అక్కడి నుంచి 8కి.మి మెట్ల మార్గం ద్వారా వెళ్లే దామర్లకుంట చేరుకోగానే అక్కడ భ క్తులకు నీటి వసతి ఉంటుంది. అడవి మార్గంలోనే 2కి.మీ ప్రయాణం చేస్తే పెచ్చెర్వువ గూడెం చేరుకుంటారు. ఇక్కడ భక్తులకు అన్ని వసతులతో పాటు విశ్రాంతి తీసుకొనేందుకు అధికారులు భారీ ఎత్తుగా ఏర్పాటు చేస్తారు. కొండమార్గం ద్వారా 6 కి.మీ వెళ్తే మఠంబావి చేరు కుంటారు. ఇక్కడ విశ్రాంతి తీసుకోవడంతో పాటు నీటి వసతి ఉంటుంది. ఇక్కడి నుంచి 3 కి.మీ ప్రయాణం చేస్తే భీముని కొలను చేరుకోవచ్చు. ఇక్కడ ప్రకృతి అందాలను చూపించే రమణీయమైన స్థలం . ఇక్కడ వసతి, నీటి సౌకర్యం ఉంటుంది. ఇక్కడి నుంచి అత్యంత కీలకము , కష్టమైన మెట్లమార్గం మొదలై 2 కి.మీ సాగితే కైలాస ద్వారం చేరుకుంటారు.ఇక్కడి నీటి సౌకర్యం ఉంటుంది. ఇక్కడి నుంచి 4 కి.మీ రోడ్డు మార్గం ద్వార నడకసాగిస్తే శ్రీశైల క్షేత్రాన్ని చేరుకుంటారు . శ్రీశైల మల్లన్నను చేరుకోవాలంటే వెంకటాపురం నుంచి శ్రీశైలానికి 47 కి.మీ దూరం నడక సాగించాల్సి ఉంటుంది.

**భక్తులకు సేవలందించేందుకు సంసిద్ధమవుతున్న అధికారులు :** శివరాత్రి పర్వదినానికి శ్రీశైలం చేరుకునేందుకు శివస్వాములు, భక్తులు పాదయాత్రకు సన్నద్ధమవుతుండడంతో అధికారులు లక్షలాదిగా వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని అటవీ మార్గంలో వివిధ రకాల వసతులు కల్పించేందుకు అయా శాఖలకు చెందిన అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అడవిలో కాలినడకన వెళ్లే పాదయాత్రి కులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు అధికారులతో పాటు స్వచ్ఛంద సంస్థలకు చెందిన ప్రతినిధులు సంసిద్ధమవుతున్నారు. అడవిలోని 12 ప్రాంతాల్లో తాగునీరు, అల్పాహారం, వైద్యసదుపాయం, సేద తీరేందుకు టెంట్లు, హెల్ప్‌లైన్ నంబర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలియజేస్తున్నారు. అడవిలో మార్గంలో భక్తులు తప్పిపోతే వారికి సహాయక చర్యలు అందించేందుకు సిబ్బందిని ఏర్పాట్లు చేస్తున్నారు.

**శివనామస్మరణతో మారుమ్రోగనున్న నల్లమల :** మరి కొద్ది రోజుల్లో నల్లమల అడవి ప్రాంతం శివనామస్మరణంతో మారుమ్రోగనుంది. భక్తులు నల్లమల అందాలను తిలకిస్తు చల్లని, ప్రశాంతవాతావరణంలో హర హర శంభోశంకరా అంటూ అధ్యాత్మిక తన్మయంలో మునిగి తేలనున్నారు. లింగోద్భవ సమయానికి నల్లమల కొండల్లో వెలిసిన శ్రీశైలం క్షేత్రంలోని జ్యోతిర్లింగాన్ని దర్శించుకునేందుకు భక్తులు ఒడి ఒడిగా అడవి మార్గంలో సాగనున్నారు.

**అటవీ అధికారుల ఆంక్షలు :** శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే భక్తులు ప్రతి ఏటా స్వేచ్ఛగా కాలినడకన ముక్కంటేశుని చేరుకొనే వారు. అయితే ఈ ఏడాది అడవి అధికారులు ఆంక్షల మధ్య నడక సాగనుంది. కేవలం కాలినడకన వెళ్లే భక్తులను మాత్రమే అడవిలోకి అనుమతిస్తున్నామని, కాలినడక సాగించాలంటే కేవలం వెంకటాపురం గ్రామం నుంచి మాత్రమే అనుమతించడం జరుగుతుందని ఖరాకండిగా చెబుతున్నారు. గతంలో బైర్లూటి, ఎస్ఎన్‌తాండా తదితర ప్రాంతల్లో ఎక్కడ వీలుంటే అక్కడి నుంచి అడవి మార్గంలోకి చేరుకొని పాదయాత్ర చేసేవారు. ఏది ఏమైన అటవీ శాఖ అధికారుల ఆంక్షలు భక్తులకు ఇబ్బందికరంగా ఉంటాయని పలువురు భక్తులు చర్చించుకుంటున్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా ఆ శివయ్య తోడుంటే చాలని, వ్యయప్రసాలకు నోచుకొని జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడమే లక్ష్యంగా భక్తులకు పాదయాత్రకు సిద్ధమవుతున్నారు.

ఆత్మకూరు, మేజర్‌న్యూస్








# లాహిరి.. లాహిరిలో..!

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనంతో పాటు నల్ల మల అందాలు,కృష్ణమ్మ సోయగాలు తనివితీరా ఆస్వాదించేందుకు భక్తులు తరలివస్తు న్నారు.రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు ప్రత్యేక పర్వది నాలు.. ప్రభుత్వ సెలవు దినాలలో భారీగా శ్రీశైలం తరలి వస్తారు.అలాగే ప్రతి వారం శని, ఆది, సోమవారాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది.శ్రీశైల మహా క్షేత్రంలో వెలసిన శ్రీభ్రమ రాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనంతో పాటు ఆలయ పరిసరాల్లోని సాక్షిగణపతి, హఠకేశ్వరం,పాలధార-పంచధార, శిఖరేశ్వరం,శ్రీశైల డ్యామ్ అందాలను ఆస్వాదిస్తున్నారు. అలాగే శ్రీశైలం పాతాళగంగలో బోటింగ్ చేస్తున్నారు.

**భక్తుల సౌకర్యార్థం రోప్ వే సదుపాయం :** పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరిస్తే సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. ఇందు కోసం శ్రీశైల యాత్రకు విచ్చేసిన భక్తులు పాతాళగంగ పుణ్యస్నానాలకు మొదటి ప్రాధా న్యత ఇస్తారు.ఏపీ టూరిజం శాఖ ఆధ్వర్వంతో పాతాళగంగకు రోప్ వే ఏర్పాటు చేశారు.రోప్ వే ద్వారా భక్తులు సులభతరంగా పాతాళగంగకు చేరుకుని పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. రోప్ వేలో పాతాళగంగకు చేరుకునేందుకు పెద్దలకు రూ. 80,పిల్లలకు రూ. 60 చెల్లించాల్సి ఉంటుంది.

**కృష్ణానదిలో బోటు షికార్.. :** భక్తుల సౌకర్యార్థం ఏపీ టూరిజం శాఖ బోటు షికార్ను ఏర్పాటు చేసింది.కృష్ణానదిలో బోటులో ప్రయాణించి నల్లమల అందాలు, కృష్ణానది సోయగాలను ఆస్వాదించేందుకు ఏర్పాట్లు చేసింది.ఏపీ టూరిజం శాఖ తరపున భక్తుల భద్రతే ముఖ్యంగా బోటులో భద్రతా చర్యలు పాటిస్తూ బోటు షికార్ నిర్వహిస్తున్నారు.ఈ బోటు షికార్ శ్రీశైలం పాతాళగంగ నుంచి డ్యాం వద్దకు వెళ్లి తిరిగి పాతాళగంగ వద్దకు చేరుకుంటుంది.ఇందుకోసం పెద్ద లకు రూ. 80,పిల్లలకు రూ. 60 ధర చెల్లించాల్సి ఉంటుంది.కృష్ణానది సోయగాలను ఆస్వాదిస్తూ ఏర్పాటు చేసిన జాయ్ ట్రిప్ పర్యాటకులను ఎంత గానో ఉత్తేజపరుస్తుంది. శ్రీశైలం యాత్ర మరింత ఉత్సాహాన్ని నింపుతుంది.



కృష్ణమ్మ ఒడిలో బోటు షికారు ఆహ్లాదకరం

# తైక్వాండో గ్రేడింగ్ బెల్టులు ప్రదానం


క్రీడాకారులతో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో తైక్వాండో క్రీడాకారుల సాధన కనుగుణంగా గ్రేడింగ్ బెల్టులను ప్రధానం చేశారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు గ్రేడింగ్ బెల్టులను అందచేశారు. క్రమం తప్పకుండా సాధన చేస్తూ వారి నైపుణ్యానికనుగుణంగా వివిధ రకాల బెల్టులను ప్రధానం చేయడం ఆనవాయితీ అన్నారు. ఇలా బెల్టుల సాధన అనంతరం జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హులవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాను రెండు 2 నుంచి 3శాతానికి పెంచిందన్నారు. తైక్వాండో ద్వారా ఆరోగ్యంతో పాటు విద్య,ఉద్యోగ రంగాలలో అవకాశాలను పొందేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు కొండేపోగు చిన్న సుంకన్న,షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య


శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

**జూపాడుబంగ్లా, మేజర్న్యూస్ :** పగిడ్యాల మండల పరిధిలోని ఎం.గణపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయ ధ్వజస్థంబం ప్రతిష్టా కార్యక్రమం లో గ్రామస్థుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చెరుకోగానే గ్రామస్థులు, ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం దుశ్శాలువతో, పూలలతో సత్కరించి ఆలయ పురోహితులు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు మాంద్ర సురేంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్లు మహేశ్వంరెడ్డి, రమేష్‌రెడ్డి, టీడీపీ నాయకులు చంద్రేసు, గ్రామస్థులు, టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలి

**– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్**


బాధితుల సమస్యను వింటున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై విచారణ జరిపి త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కొత్తపేటలో ఎస్పి క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. రూ.3లక్షల50వేలు తీసుకుని అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ సొసైటీలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నమ్మించి వెంకటాపురంకు చెందిన శేఖర్,సుధాకర్‌లు మోసం చేశారని దేవనకొండ మండలం, బేతపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా,ట్రైనీ డిఎస్పీ ఉషశ్రీ, సిఐలు శ్రీనివాస్ నాయక్, శివశంకర్ పాల్గొన్నారు.

# కబ్జాదారుల ఆటలను సాగనివ్వను...

**– ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి**


బాధితులతోపాటు మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోనిలోని భూ కబ్జాదారుల ఆటలను ఇక ఎట్టి పరిస్థితుల్లో సాగనివ్వనని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి పేర్కొన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, అన్యాయం జరిగిన బాధితుల పట్ల నిలబడి న్యాయం జరిగేవరకు పోరాడుతానన్నారు. మల్లికార్జున నాగేంద్రమ్మ వృద్ధుల దంపతులకు సంబంధించి మండిగిరి పరిధిలోని సర్వే నెం.477లో గల 2.77 ఎకరాల భూమిని కబ్జా చేశారన్నారు. భూ కబ్జాదారులు ధనవంతులు రాజకీయ పలుకుబడి ఉన్న వారు కావడంతో పేదలు, బలహీనులైన వారి భూములను తాత్తల, ముత్తాతల నుండి సంక్రమిస్తున్న భూమిని వాళ్లకే తెలియకుండా కబ్జాదారులు రిజిష్టర్ చేయించుకున్నారన్నారు. కత్తి రవి, కత్తి కృష్ణమ్మ అను ఇద్దరు కలిసి వారి భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. వారికి తెలియకుండానే రిజిస్ట్రేషన్ల మార్పులను కొనసాగిస్తు న్నారని పేర్కొన్నారు. బాధితులు వారిపై పోరాటం చేయలేక భూములను వదులుకోలేక ద్వారా వారి సమస్యను తన దృష్టికి తెచ్చారన్నారు. అప్పట్లో రెవిన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ అధికారి వల్ల మా భూమి తారుమారు జరిగాయన్నారు. అలాగే అవినీతి అధికారిపై చట్టపరమైన చర్యలకు సహకరించిన వారవుతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పటికే దీనిపై జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్‌లకు సంబంధిత అధికారులకు తన లెటర్ ప్యాడ్ ద్వారా లేఖ రావడం జరిగిందని తెలిపారు.

# ప్రభుత్వ ఎస్‌సి,సంజీవయ్య బాలసదన్ హాస్టల్స్ తనిఖీ చేసిన జిల్లా జడ్జీ


విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా జడ్జి కబర్థి

**కల్లూరు, మేజర్ న్యూస్ :** పెద్దపాడు ప్రభుత్వ ఎస్‌సి, దామోదరం సంజీవయ్య బాల సదన్ హాస్టళ్లను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి జి కబర్థి,కార్యదర్శి లీలా వెంకట శేషాద్రిలు సోమవారం తనిఖీ చేశారు. హాస్టల్స్‌లోని సౌకర్యాలు,ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి తెలుసుకున్నారు. అలాగే కార్యాలయాలకు సంబంధించిన రిజిస్టర్‌లను పరిశీలించారు. ఆయా సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన కోట్ల సుజాతమ్మ



**డోన్, మేజర్‌న్యూస్‌:** పట్టణంలోని పాతపేట శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం పునఃప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్వామి, అమ్మవార్లకు భక్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పునఃప్రారంభోత్సవ పాల్గొని స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

# తాగి డ్రైవింగ్ చేస్తే జైలుకే


డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తులు

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు లేక జరిమాన తప్పదని త్రీ టౌన్ సిఐ శేషయ్య తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ఓపెన్ డ్రింకింగ్‌లో పట్టుబడిన 16మందిని సోమవారం కోర్టు ముందు హాజరు పరచగా కోర్టు వారిపై జరిమాన విధించిందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 6మందికి ఒక్కొక్కరికి రూ.3వేలు చొప్పున జరిమాన విధించగా ఓపెన్ డ్రింక్‌లో పట్టుబడిన 10మందికి ఒక్కొక్కరికి రూ.1000లు చొప్పున కోర్టు జరిమాన విధించడం జరిగిందని సిఐ తెలిపారు. నగర ప్రజలు తాగి వాహనాలు నడిపినా ఖాళీ ప్రదేశాల్లో మద్యం సేవించినా రాబోయే కాలంలో భారీ జరిమానాలు లేక జైలు కూడా అనుభవించవలసి వస్తుందని దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు మెలగాలని ఆయన సూచించారు.

# చిన్నారిని చైల్డ్ లేబర్ హోంకు తరలించిన పోలీసులు


తప్పిపోయిన చిన్నారి

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** నగరంలోని గుత్తి పెట్రోల్ బంకు వద్ద శిరీష అనే చిన్నారి తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి రోడ్డు మీద ఏడుస్తుండగా గమనించిన స్థానికుల ఫిర్యాదు మేరకు చిన్నారిని నాల్గవ పట్టణ పోలీసులు చైల్డ్ హోంకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సోమవారం స్టేషన్ పరిధిలోని గుత్తి పెట్రోల్ బంకు వద్ద ఓ చిన్నారి ఏడ్చుకుంటూ రోడ్డుపై కూర్చుని ఉంది. ఇది గమనించిన స్థానికులు విచారించగా తన పేరు మాత్రమే చెబుతుండడంతో వెంటనే నాల్గవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆ చిన్నారిని తీసుకుని తల్లిదండ్రుల కోసం ఆ ప్రాంతంలో విచారించినా ఆచూకీ లభించకపోవడంతో చైల్డ్ హోంకు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా ఈ చిన్నారిని గుర్తిస్తే నాల్గవ పట్టణ పోలీసులను సంప్రదించాలన్నారు.

# వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే వరకు పోరాడుతాం

**ఏపి వాల్మీకి న్యాయవాదుల జెఏసి కన్వీనర్ శీలం భాస్కర్‌నాయుడు**


శీలం భాస్కర్‌నాయుడిని సన్మానించిన వాల్మీకి న్యాయవాదులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే వరకు నిర్విరామంగా పోరాడుతామని ఏపి వాల్మీకి న్యాయవాదుల జెఏసి కన్వీనర్ శీలం భాస్కర్‌నాయుడు అన్నారు. సోమవారం పట్టణంలోని క్లబ్ హౌస్ ఆవరణంలో వాల్మీకి న్యాయవాదుల రాష్ట్ర జెఏసి కన్వీనర్‌గా ఎన్నికైన సందర్భంగా శీలం భాస్కర్‌నాయుడును నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వాల్మీకి నాయకులు, వాల్మీకి న్యాయవాదులు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే పోరాటంలో న్యాయవాదులు, మేధావులు ఒక వేదికను ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్ళడం కీలక పరిణామం అన్నారు. పార్టీలకు అతీతంగా వాల్మీకులందరూ ఆయా పార్టీలపై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా రాబోయే శాసనసభ సమావేశాలలో వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే అంశంపై చర్చించాలని కోరుతూ ప్రజాప్రతినిధులను కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి న్యాయవాదులు శివరామకృష్ణ, కృష్ణమూర్తి, వాల్మీకి సంఘం నాయకులు పాలరాజు, పూల శ్రీనివాసులు, ఉడుములపాడు నాగేంద్ర, ఆర్మీ రామయ్య, బొంతిరాళ్ళ తిరుపాలు, వెంకటాపురం అగ్గి మోహన్, మల్లెంపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# అహోబిలం బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో వచ్చే నెల నాలుగవ తేదీ నుంచి జరిగే బ్రహ్మోత్సవాల విజయవంతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే భూమాఅఖిలప్రియ అన్నారు. అహోబిలం బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై నంద్యాల ఆర్డీవో కార్యాలయంలో సోమవారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ ,ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్, అహోబిలం మఠం జనరల్ మేనేజర్ మురళీధరన్, మేనేజర్ సుదర్శన్, వైకుంఠం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చిపోయే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని పోలీస్ మరియు రవాణాశాఖ అధికారులకు ఆదేశించారు. అలాగే విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఈ ఈ రవికాంత్ చౌదరికి సూచించారు.. నీటి సమస్య తలెత్తకుండా పగడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అహోబిలం బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు చలువ పందిళ్ళు ఏర్పాటు చేయడంతో పాటు వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడీవో మహబూబ్ ఖాన్, విద్యుత్ ఏఈ వెంకటకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర నాయక్, సిఐ మురళీధర్ రెడ్డి, రూరల్ ఎస్సై హరి ప్రసాద్ తో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కర వేదికకు అధికారులు రారెందుకో..?

**-ప్రజా సమస్యల పరిష్కర వేదిక నిర్వహణ**
**-ప్రజా సమస్యల పరిష్కర వేదికకు అధికారులు డుమ్మా..!**
**-ఈ వేదికపై ప్రజల్లో తగ్గిన విశ్వాసం.**
**-సోమవారం ఈ వేదికకు నాలుగు దరఖాస్తులు మాత్రమే..**



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండల తహశీల్దార్ కార్యాలయం నందు సోమవారం ప్రజా సమస్యల పరిష్కర వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తమ్ముడు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈకార్యక్రమానికి ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తమ్ముడు, మండల వ్యవసాయ అధికారి మినహా అదిజారులేవ్వరు హాజరు కాలేదు. ప్రభుత్వం ప్రజా సమస్యలకు పరిష్కారానికి అధిక ప్రధ్యానత కల్పిస్తూ స్థానిక మండల అధికారుల చొరవతో ప్రజా సమస్యల పరిష్కారానికి చూపే ప్రభుత్వ కార్యక్రమమే ప్రజా సమస్యల పరిష్కర వేదిక. ఈ కార్యకమంపై మండల స్థాయి అధికారులకు వివక్ష ఎందుకో..? ఈ కార్యక్రమాన్ని నిర్వహించే అధికారుల లోపమా..? లేక మండల స్థాయి అధికారులకు ఈ కార్యక్రమం నిర్వహణధికారి ఆదేశాలు ఇవ్వక పోవడమా.? లేక అధికారుల బాధ్యతయుతమా?అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సమస్యలుకుప్పలు.. కుప్పలుగా దరఖాస్తుల రూపంలో కార్యాలయలలో పేరుకపోతుంటే అధికారుల నిర్లక్ష్యం ఎందులకో? ప్రజలు ఆఫీసుల చుట్టూ అధికారుల చుట్టూ తిరిగిన సమస్యలు మాత్రం పరిష్కరం కావడంలేదన్న వాదన ప్రజల్లో బలంగా వినిపిస్తున్నామాటా,ఇప్పటికైనా అధికారులు ప్రతి కార్యక్రమానికి తప్పక హాజరై ప్రజల సమస్యల పరిష్కరానికి సమయం కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

# షరా మామూలే మారని అధికారుల తీరు..

**- ప్రజాసమస్యల పరిష్కార వేదికకు ఇద్దరు అధికారులు మాత్రమే హాజరు**
**- మిగతా మండల స్థాయి అధికారులు డుమ్మా..**
**- పరిష్కార వేదికను పట్టించుకోని అధికారులు కొనసాగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక**

**పత్తికొండ, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసింది. ప్రతి సోమవారం మండలంలో ఉన్న వివిధ శాఖల అధికారులు అందరూ హాజరై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలనుండి వచ్చిన అర్జీలను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పరిశీలించి పరిష్కరించాలన్నారు. మండల స్థాయి అధికారులు గైర్హాజరువుతూ, డుమ్మా కొడుతూ, ప్రజా సమస్యలను గాలికొదిలేస్తున్నారని, మండలంలో అధికారుల తీరు మారడం లేదని షరా మామూలే అయిపోయిందని ప్రజలు పలు రకాలుగా విమర్శిస్తున్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తహశీల్దార్, ఎంపిడిఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేవలం ఇద్దరు అధికారులు, ఒకరు విద్యుత్ శాఖ ఏఈ మరోకరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హాజరయ్యారు. మిగతా మండల స్థాయి అధికారు గైర్హాజరయ్యారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండలంలో ఉన్నతాధికారులు ఆదేశాలు జారి చేసిన మండల అధికారులు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేస్తుండడం గమనార్హం. మిగతా వివిధ శాఖల అధికారులు ప్రజాసమస్యల పరిష్కార వేదిక నామ మాత్రంగానే కొనసాగిస్తున్నారని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు పట్టించుకోవడం వల్లనే వివిధ శాఖల అధికారులు కార్యక్రమానికి గైర్హాజరువుతున్నారన్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి గైర్హాజరువుతున్న మండల స్థాయి అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఇద్దరు అధికారులు

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి

**విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



**మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మీ పరిసరాలనుశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంకాపాడుకోవాలనిఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. జాతీయ అందత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా పట్టణం లోని బాలికల ఉన్నత పాఠశాలలో శోభావివేకవతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విద్యార్థినిలకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు ఎక్కువగా సెల్ ఫోన్స్ చూడడం వల్ల కంచు తగ్గిపోయే అవకాశం ఉందని అన్నారు. అలాగే పిల్లలు బయట తిరిగి ఆడుకున్న తర్వాత చేతులు శుభ్రపరుచుకోకుండా కళ్ళు నులుపుకోవడం వల్ల కూడా కంటిచూపు సమస్యలు ఎక్కువగా రావచ్చు అన్నారు. పిల్లలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చదువుకోడానికి ఎన్నో అవకాశాలు కల్పిస్తోందని అవన్నీ ఉపయోగించుకొని పిల్లలందరూ మంచి స్థాయికి ఎదగాలన్నారు. కంటిచూపుకు సంబంధించి ఆళ్లగడ్డ తాలూకాలో 11,200 మందికి కంటి చూపు వైద్య పరీక్షలు చేయగా 514 మందికిఈ అద్దాల పంపిణీ చేయడం జరిగిందని ఎంఈఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలినడకన శ్రీశైలం వెళ్లే స్వాములకు, భక్తులకు అన్న ప్రసాద వితరణ

**గడివేముల మేజర్ న్యూస్:** గడివేముల మండలంలోని తిరుపాడు గ్రామంలో శ్రీశైల మల్లికార్జున స్వామి వారి ఆసిస్సులతో గత 3సంవత్సరాల నుండి గ్రామ రూట్ లో శ్రీశైలం వెళ్లే స్వాములకు, భక్తులకు అన్నప్రాసద వితరణ కార్యక్రమం గ్రామస్తుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సంవత్సరం 4వ సారి సోమవారం నుండి 24 వ తేదీ వరకు ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. అలాగే గ్రామస్తుల సహకారంతో భక్తుల కొరకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. శ్రీశైలం వెళ్లే స్వాములు శివ భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులు తెలిపారు. ఈ మహత్తరమైన కార్యక్రమానికి ఎవరైనా దాతలు ఉంటే సహకరించాలని కోరారు.

## శ్రీశైలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం

**ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో సీఎంకు ఆహ్వాన పత్రిక అందచేత**

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** భూ మండలానికి నాభి స్థానమైన శ్రీశైల క్షేత్రంలో ఈనెల 19 నుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను ఈవో ఎం.శ్రీనివాసరావు అందజేశారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో దేవస్థానం ఈవో, అర్చక స్వాములు,వేద పండితులు అమరావతిలోని వెలగపూడి నందు గల సచివాలయంలో సోమవారం సీఎం మర్యాద పూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎంకు వేద ఆశీర్వచనలతో శేష వస్త్రం,లడ్డు ప్రసాదాలు,శ్రీ స్వామిఅమ్మవార్లచిత్రపటాన్ని బహుకరించారు.

## మిరప పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** అన్నాదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు సరియ్కెన గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం కనీసం మిరప పంటను సాగు చేసి పండించిన పంటను మార్కెట్‌కు తరలిస్తే అక్కడ కనీసం గిట్టుబాటుధర కల్పించడం లేదంటూ సోమవారం సిపిఎం. డివైఎఫ్ఐ మండల కార్యదర్శిలు రైతులు స్థానిక తాహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తిక్కన్న మాట్లాడుతూ మిరప పంటలు సాగు చేసిన రైతులకు ఒక ఎకరానికి లక్ష రూపాయలు చోప్పున ఇవ్వాలని. అలాగే మిరప క్వింటాళ్ల కు రూ 25వేలు చోప్పున మద్దతు ధర కల్పించాలని అధేవిధంగా బ్యాంకు రుణా మాఫీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు. సిపిఎండివైఎఫ్ఐనాయకులుదేవదాసు. ఉప్పరఈరన్న. రైతులు ఆధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు,ఆర్.టి.ఐ పట్ల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం..!!

**వెల్దుర్తి,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కర వేదికలో పెట్టిన అర్జీలకు గడువులోగా తహశీల్దార్ కార్యాలయ అధికారులు సమాచారం ఇవ్వడం లేదని సరైన స్పందన ఇవ్వడం లేదని,అలాగే చిన్న చిన్న సమస్యల పై అర్జీలు పెట్టుకున్న ఇంకా గడువు ఉన్నదని గడువులోగా సమస్యలను పరష్కరిస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం లేదని పలువురు అర్జీదారులు వాపోతున్నారు. ఈ క్రమంలో వెల్దుర్తి మండలంలో ఆర్.టి.ఐ కింద అర్జీ పెట్టుకున్న ఓ బాధితుడు నాయకంటి లక్ష్మణ సోమవారం తన ఆవేదన వ్యక్తం చేశాడు.ఆయన తెలిపిన వివరాల మేరకు.. ఏదైనా పొలంకు సంబంధించిన వివరాలు కావాలన్నా ఏదైనా సమాచారం కోసం ఆర్.టి.ఐ కింద మండల రెవెన్యూ పౌర ప్రజా సమాచార అధికారికి అర్జీ పెడితే..సరైన సమాచారం ఇవ్వడంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది జాప్యం చేస్తూ నిర్లక్ష్య వైఖరితో ప్రవర్తిస్తున్నారని ఆర్.టి.ఐ ద్వారా అర్జీ పెట్టిన అర్జీదారుడు నాయకంటి లక్ష్మణ ఆవేదన వ్యక్తం చేశాడు. తాను అర్జీ పెట్టుకన్న విషయాన్ని మండల రెవెన్యూ అప్పిలేట్ అధికారి అయిన తహశీల్దార్‌కి వివరించి అర్జీ పెట్టిన విఆర్ఓ సమాచారాన్ని గడువు ముగిసిన ఇవ్వడం లేదని సమస్యను తహశఅల్దార్ దృష్టికి తాసుకొని వెళ్లడం జరిగిందని తెలిపారు. విషయం తెలుసుకున్న అప్పిలేట్ అధికారిమండల డిప్యూటీతహసీల్దార్‌లను కార్యాలయం నందు సంప్రదించి విషయం తెలుసుకొని అర్జీదారుడికి అందించాల్సిన సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. దీంతో డిప్యూటీ తహసీల్దార్ మీరు రండి మీకు ఏది కావాలన్నఇస్తాంఅనిపిలిచి అర్జీదారుడు సమక్షంలో వి.ఆర్.ఓని పిలిపించి సమాచారం ఇవ్వండిఅని చెబుతున్నారనీ ఇలా ఇప్పటికే తహశీల్దార్ కు ఐదు సార్లు వి.ఆర్.ఓకి చెప్పిన అప్పిలేట్ అధికారి తహశీల్దార్ ఆదేశాలను పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరితో సమాచారం అందించడంలో జాప్యం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు.సమాచారం అడిగితేవి.ఆర్.ఓప్రతి రోజు ఉదయం 11కు రండి అని చెప్పడం.. తీరా అక్కడికి వెళ్లి చూసి వి.ఆర్.ఓకి చరవాణి ద్వారా సంప్ర దిస్తే బయటఉన్న సాయంత్రంరమ్మంటున్నాడని సమాచారం అందించడంలో ఇలా జాప్యం చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నాడని ఇలాంటి అధికారులను వెల్దుర్తి మండల రెవెన్యూ కార్యాలయం ప్రారంభం అయినప్పటి నుండి చూడలేదని అర్జీదారుడు వాపోతున్నారు. ఆర్. టి.ఐ కింద సమాచారం ఇస్తే ఈ అధికారుల అవినీతి అక్రమాలు బయట పడతాయని ఇవ్వడం లేదని అర్జీదారుడు విమర్శలు చేస్తున్నారు. గత ప్రభుత్వం హయంలో ప్రభుత్వ భూమికి సంబంధించిన సమాచారాన్ని ఇవ్వకుండా అక్రమాలకు పాల్పడిన ఈ అధికారులు ఆక్రమణదారులతో కుమ్మక్కయి సమాచారం ఇవ్వడం లేదని ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో కర్నూల్ జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇచ్చినట్లు ఫిర్యాదులను క్లోజ్ చేస్తున్నారని ఇలాంటి అధికారులను వెల్దుర్తి రెవెన్యూ వ్యవస్థలో చూడలేదని పై అధికారులకు తెలిసిన పట్టించుకోవడం లేదని అర్జీదారుడు నాయకంటి లక్ష్మణ మండిపడ్డారు. మండలంలో ఇంకా కొంత మంది ఇదే విధంగా అర్జీలను పెట్టుకున్న తహశీల్దార్ కార్యాలయంలో పట్టించుకోవడం లేదని, సమస్యలను పరిష్కరించడం లేదని, ప్రజా పరిష్కార వేదిక లో పెట్టుకున్న అర్జీల కు కూడా తహశీల్దార్ కార్యాలయంలో సరైన స్పందన లభించడం లేదని కొంత మంది బాధితులు వాపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా ఉన్నత అధికారులు ఆర్.టి.ఐ.చట్టానికి ఉన్న విశిష్టతను గుర్తించి అర్జీదారులు కోరిన సమాచారం ఇచ్చేటట్లు ఆదేశించాలని అలాగే ప్రజా సమస్యల పరిష్కర వేదికలో ఇచ్చిన అర్జీలకు త్వరితగతిన సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండాచూడాలని కోరుతున్నామన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసిన దొర్నిపాడు ఎస్సై


ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్ ఐ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** దొర్నిపాడు మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జి.హనుమంతరెడ్డి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ,భార్గవ్ రామ్ దంపతులను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మా స్వంత మండలమైన దొర్నిపాడుకు నూతనంగా ఎస్ఐగా నియమితుడైన హనుమంత రెడ్డికి అభినందనలు తెలి యజేశారు. మండలం ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్క రించాలని, అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలకు వివిధ బ్యాంకుల నుండి 40 మందికి గాను 72లక్షల రూపాయలు మంజూరు కావడంతో లబ్ధిదారులకు సుస్థిరమైన జీవనోపాధి ఏర్పాటు చేసుకొని మహిళలు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వెలుగు ఏపిఎం అడ్డాకుల శ్రీనివాసులు తెలిపారు.


మాట్లాడుతున్న అడ్డాకుల శ్రీనివాసులు

## అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించండి



వినతీపత్రం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** అంగన్‌వాడి వర్కర్లు న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలంటూ బనగానపల్లె ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడి వర్కర్లు ధర్నా నిర్వహించి సిడిపిఒ ఉమామహేశ్వరమ్మకు వినతీపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని రాష్ట్రంలో గర్భిణీలు , బాలింతలు, చిన్నపిల్లలకు అనేక రకాల సేవలను అందజేస్తున్నామన్నారు. అంగన్‌వాడీల కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని గ్రాడ్యుయిటి అమలు చేయాలని రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్‌లను మెయిన్ సెంటర్‌లుగా మార్చాలని సంక్షేమ పథకాలు అంగన్‌వాడీలకు అమలు చేయాలని సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు 20వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 164 సూపర్‌వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని మెనూ చార్జీలు పెంచి ఉచితంగా గ్యాస్‌ను సరఫరా చేయాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ కనీసం మూడు నెలలు ఇవ్వాలన్నారు. ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎల్లయ్య, మండల ప్రాజెక్టు నాయకురాలు వెంకట లక్ష్మి, సరస్వతి, రేణుకా, రోజారమణి, శ్రీదేవి, అంగన్‌వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## శివుని ఆశీస్సులు నియోజవర్గ ప్రజలకు ఉండాలి..

**-ఎం గణపురంలో ధ్వజ స్తంభం ప్రతిష్ఠ -శివాలయ ప్రతిష్టకు హాజరైన ఎమ్మెల్యే.. గిత్త**



**పగిడ్యాల మేజర్ న్యూస్:** నందికొట్కూరు నియోజవర్గ ప్రజలకు హర హర మహాదేవ శంభో శంకరుడైన శివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. సోమవారం మండల పరిధి లోని ఎం. ఘనపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయం ధ్వజస్తంభం ప్రతిష్టా కార్యక్రమం గ్రామ ప్రజల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల పూజలు నిర్వహించి ధ్వజస్తంభం ప్రతిష్టించారు. శివాలయ ప్రతిష్టలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి, మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, రమేష్ రెడ్డి, చంద్రేష్, గ్రామ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా


తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** మిర్చి రైతులను ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిరప రైతుల కష్టాలు కనపడడం లేదా అని ప్రశ్నించారు. రైతులకు కనీసం రెండు లక్షలుపెట్టుబడి ఇవ్వాలని, మిరప పంటకు నష్ట పరిహారం ఎకరాకు లక్షవరకు ఇవ్వాలని, బ్యాంకు రుణాలను రుణమాఫీ చేయాలని, గిట్టుబాటు ధర బ్యాడిగ రకం మిరప పంటకు క్వింటాల్‌కు రూ. 50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కువారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఉచ్చీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఏబీఎన్ కెమెరామెన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**- మంత్రి టీజీ భరత్ ను కోరిన ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు**



**కర్నూలు, మేజర్ న్యూస్ :** ఇటీవల ఆకస్మికంగా మరణించిన కెమెరా జర్నలిస్ట్ సురేంద్ర కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో సోమవారం మంత్రి టీజీ భరత్ ను తన కార్యాలయంలో కలసి వినతి పత్రం అందించారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న చిన్నా ఆకస్మిక మరణంతో ఆ కుటుంబం దిక్కులేని కుటుంబంగా మారిందని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప, కే నాగరాజు, జిల్లా గౌరవ సలహాదారులు వైవీ కృష్ణా రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.ఎన్.రాజు, శ్రీనివాస్ గౌడ్, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ సుంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు స్నేహాల్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి గతంలో ఆకస్మికంగా మృతి చెందిన జర్నలిస్టులకు ప్రభుత్వం తరుపున అందించే సహాయవివరాలు ఇవ్వాలని కోరారు. అలాగే చిన్న భార్య కు ప్రభుత్వాసుపత్రిలో ఖాళీలు ఉంటే నర్సుగా చేర్పించడానికి సిఫార్సు చేస్తానని చెప్పారు. పూర్తి వివరాలతో మళ్ళీ కలవాలని, తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పారు. మంత్రిని కలసిన వారిలో యూనియన్ నాయకులు సూర్యబాబు, ఇంతియాజ్, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై అధికారులు సమీక్ష సమావేశం

**భక్తులకు అసౌకర్యాలు కలగకుండా చూడండి ..తహశీల్దార్ వెంకటరమణ**



**గడివేముల మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గడివేముల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు ఫెస్టివల్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానం నందు మహా శివరాత్రి సందర్భంగా శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానమునకు వచ్చే భక్తులకు ఆటంకం కలవకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఫెస్టివల్ కమిటీకి తహసిల్దార్ వెంకటరమణ సూచించారు. అనంతరం శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానం నందు తహసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, ఎస్ఐ నాగార్జున రెడ్డి, సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఫెస్టివల్ కమిటీ సభ్యులు మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశమును మరియుఎద్దుల బండలాగే ప్రదేశమును పరిశీలించారు. ఆర్టీసీ వారిచే బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు ఫెస్టివల్ కమిటీ సభ్యులు కంది శ్రీనివాసులు తెలిపారు. వచ్చే భక్తులకు కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు భోజన సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామానుజన్, సిబ్బంది రమణ పాల్గొన్నారు.

# వేసవిలో ఎలాంటి నీటి సమస్య ఉండదు

**రైతాంగానికి, తాగునీటికి ఎల్‌ఎల్సి వాటా పుష్కలంగా వస్తుంది**
**మార్చి ఆఖరి వరకు పంట సాగు చేసుకోవచ్చు**
**పట్టణానికి తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు ..**
**శివారూ ప్రాంతాల్లో ఉచితంగా ఫిల్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తాం**
**ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో రైతాంగానికి ఇటు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా మనకు రావాల్సిన ఎల్‌ఎల్సి వాటా పుష్కలంగా వస్తుందని దీని ద్వారా వేసవిలో ఎలాంటి నీటి సమస్య ఉండదని ఇందుకు కార్యచరణ అంతా సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఎల్‌ఎల్సి, జిఆర్పి, జిడిపి, ఎంపిడీవో,ఈఓఆర్డి శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ రబీ సీజన్లో ఎల్‌ఎల్సీ ద్వారా వచ్చే నీరు ప్రస్తుతం 520 క్యూసెక్కులు వస్తున్నాయని 600 క్యూసెక్కులు ఫ్లోటింగ్ వస్తే దాదాపు 13 రోజులపాటు 7 టీఎంసీల నీళ్లు వచ్చే విధంగా కార్యచరణ చేస్తున్నామన్నారు. రైతాంగాన్ని ఆయకట్టు, నాన్-ఆయకట్టు రైతులకు పుష్కలంగా ఎల్ఐసి ద్వారా వచ్చే నీరు మార్చి 31వ తేదీ వరకు పంటలు సాగు చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. రబీలో 7500 ఎకరాలకు ఎల్‌ఎల్సి ద్వారా నీటిని తెప్పించడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఈ నీటిని వాడుకోవాలని సూచించారు. అలాగే పట్టణానికి గుడికల్ చెరువు ద్వారా, నియోజకవర్గం మూడు మండలాల్లో వివిధ గ్రామాల్లో తాగడానికి ఇబ్బందులు ఉండవని తెలిపారు. నియోజకవర్గంలో దాదాపు 8 గ్రామాల్లో తాగునీటి ఇబ్బంది దృష్టిలో ఉంచుకొని ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తామన్నారు. పట్టణంలోని శివారు ప్రాంతాల్లో ఫిల్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రజలు ఉచితంగా నీరు అందిస్తామని తెలిపారు. వేసవిలో ఎలాంటి నీటి సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో పరిశుభ్రత కాకుండా తడి పొడి చెత్తను సేకరించి సంపదను సృష్టించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం 9 నెలలోనే రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతిని కల్పించడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ వేసవిలో ఎలాంటి నీటి సమస్య ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో అనంతపురం ర్యాలీని జయప్రదం చేయండి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** వాల్మీకులను ఎస్టీలో చేర్చాలని కోరుతూ మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహిస్తున్న ర్యాలీని విజయవంతం చేసేందుకు రాష్ట్ర నాయకులు పులి కొండన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్ గోపాల్ ఆదేశాల మేరకు కొలిమిగుండ్ల, రామాపురం, సుంకేసు ల, పెట్నికోట గ్రామాల నుండి ఛలో అనంతపురం ఎస్టీ సాధిద్దాం కార్యక్రమాన్ని సోమవారంనాడు విజయవంతం చేసేందుకు నంద్యాల జిల్లా నుండి పలువురు వాల్మీకులు బయలుదేరారు. ఈ సందర్భంగా పులి కొండన్న మాట్లాడుతూ 2017లో అప్పటి ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీలో చేర్చేందుకు కమిటీ వేసి తీర్మాణం చేసి చేతులు దులుపుకు ందని, ఇప్పుడు అదే ప్రభుత్వం కేంద్ర సహకారంతో అధికారంలో ఉంది కాబట్టి వాల్మీకులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర అధికార ప్రతినిధి మాట్లా డుతూ రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల్లో ఐదు జిల్లాలు ఎస్టీలుగా మిగిలిన ఎనిమిది జిల్లాల్లో బి.సిలుగా కొనసాగుతున్నారని ఒకే రాష్ట్రంలో ఇలా వేరు బంధనంగా వాల్మీకులను విభజించి వాల్మీకులను పాలిస్తున్నారని తెలిపారు. కుల వృత్తి లేకుండా అడవి నుండి బయటకు వచ్చిన వాల్మీకి బోయలను ప్రభుత్వం వెంటనే ఎస్టీలో చేర్చాలని కోరారు. కొలిమిగుండ్ల, నంద్యాల, అవుకు, పాణ్యం, మండ లాల వాల్మీకులు భూపాల్, మద్దిలేటి, మహేష్, శ్రీను, వెంకటరమణ, మహేష్, మద్దిలేటి, గజ్జల పెద్దయ్య, పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ వైద్యుడి
# ఆకృత్యాలు

**– వివాహితను తన కామవాంఛ తీర్చాలంటూ బలవంతం**

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆర్ఎంపీ వైద్యుడి ఆకృత్యాలకు అడ్డు లేకుండా పోయింది. ప్రజలకు సేవ చేసే వృత్తిలో ఉంటూ తమ వద్దకు చికిత్స కొరకు వచ్చే వారి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ ఓ మహిళ పట్ల తన కామవాంఛ తీర్చాలంటూ బలవంతం చేశాడు ఓ ప్రబుద్ధుడు. వివరాల్లోకి వెళ్తే.. బండిఆత్మకూరు మండలం కడమలకాల్వ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు గ్రామంలో వైద్యం చేస్తూ చలామణి అవుతున్నాడు. ఇదే క్రమంలో అదే గ్రామానికి చెందిన ఓ మహిళపై తన కామవాంఛ తీర్చాలంటూ బలవంతం చేసి ఆపై ఆమెను బజారులో కొట్టడం జరిగిందని సదరు మహిళ బండిఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ జగన్‌మోహన్ తెలిపినవివరాల మేరకు..ఆర్ఎంపీ వైద్యుడు సుబ్బరాయుడిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

సూర్య



# సైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



పోస్టర్లు విడుదల చేస్తున్న మంత్రి టీజీ భరత్,ఎస్పీ విక్రాంత్ పాటిల్

## – రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్,ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్‌లు అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆద్వర్యంలో కర్నూలు ఆర్‌ఎస్ రోడ్డులోని స్థానిక కెవిఆర్ కళాశాలలో విద్యార్థినీలకు నేను సైబర్ స్మార్ట్ అవగాహన కార్యక్రమం నిర్వహించి సైబర్ నేరాల పోస్టర్లు, వీడియోలను మంత్రి,ఎస్పీలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడకుండ ముఖ్యంగా మహిళలు,యువత జాగ్రత్తగా ఉండాలన్నారు. కస్టమ్స్ అధికారులమని, పోలీసు, బ్యాంకు అధికారులమని నిజంగా స్వయంగా మాట్లాడినట్లు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఫేక్ కాల్స్ అయినప్పటికీ అది నిజమని నమ్మి మోసపోతున్నారన్నారు. బ్యాంకు ఖాతాలను హ్యాక్ చేయడానికి సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తుంటారని,స్ట్రాంగ్ పాస్‌వర్డ్స్ ఉంచుకోవాలన్నారు. ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ వంటి షోషల్ మీడియాలలో జాగ్రత్తగా ఉండాలని, నిజమైన ఫోటోలు,ఫేక్ ఫోటోలు గుర్తు పట్టలేనంతగా మార్ఫింగ్ చేసి మోసాలు చేస్తున్నారన్నారు. విద్యార్థినీలు చదువుపై శ్రద్ధ వహించాలని పోటీతత్వం ఎక్కువగా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతిఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండి సైబర్ నేరాల బారిన పడకుండ జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రస్తుత సమాజంలో స్మార్ట్ ఫోన్లు ఎక్కువగా వాడుతున్నారని టెక్నాలజీ పెరగడంతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయన్నారు. డిజిటల్ అరెస్టు, కెవైసి-ఓటిపి ఫ్రాడ్స్, జాబ్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ వంటి లఘు చిత్రాతల ద్వారా జిల్లా వ్యాప్తంగా నేటి నుండి విద్యాసంస్థలు, పాఠశాలలు,కళాశాలలు,పట్టణాలు, గ్రామాలలో సైబర్ నేరాల బారిన పడకుండ సైబర్ నేరాల గురించి ప్రజలు,విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ క్రైం జరిగిన వెంటనే 1930కి ఫిర్యాదు చేస్తే తప్పక న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్ కళాశాల ప్రిన్సిపల్ వివి సుబ్రమణ్య కుమార్,క్లస్టర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డివిఆర్ సాయి గోపాల్,క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు,కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా,డిఎస్పీ బాబు ప్రసాద్,పోలీసు అధికారులు,సైబర్ ల్యాబ్ సిబ్బంది కెవిఆర్ కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించండి



ప్రజల అర్జీలను స్వీకరిస్తున్న నంద్యాల కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నాణ్యతతో నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. 67 దరఖాస్తులను రీ ఓపెన్ అయ్యాయని వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీదారులకు సరైన రీతిలో పరిష్కార మార్గాలు చూపాలన్నారు. ఆర్డీవోలు, సర్వే అధికారులు, జిల్లా అధికారులును కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 7,644 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని పెండింగ్‌లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ ఏలోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశిం చారు. జాయింట్ కలెక్టర విష్ణుచరణ్ మాట్లాడుతూ పిజిఆర్‌ఎస్ దరఖాస్తులతో పాటు రెవెన్యూ సదస్సులు, రీ సర్వేకు సంబ ంధించిన దరఖాస్తులు కూడా అధికంగా పెండింగ్‌ల ఉన్నాయని వీటన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించి నేపథ్యంలో నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 187 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.

# నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్‌ను సోమవారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాలు జరుగకుండ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులు,సిబ్బందికి సూచించారు. సైబర్ స్మార్ట్ అనే అవగాహన కార్యక్రమంతో ప్రజలు,విద్యార్థులు సైబర్ నేరాల బారిన పడకుండ అవగాహన కల్పించాలని ఆదేశించారు. వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను డిస్పోజబుల్ చేయాలన్నారు. యుఐ కేసులు తగ్గించాలన్నారు. రాత్రి పూట గస్తీని పెంచాలని,ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరిం చాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్ర మంలో నాల్గవ పట్టణ సిఐ మధుసూదన్ గౌడ్, ఎస్ఐలు షమీర్ భాషా,చంద్రశేఖర్,గోపినాథ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భరతమాత సేవా సమితి ఆధ్వర్యంలో ధార్మిక సేవా కార్యక్రమాలు

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి:** భరతమాత సేవా సమితి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సామాజిక ధార్మిక సేవా కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తామని కమిటీ అధ్యక్షులు సందడి మహేష్ పేర్కొన్నారు. సోమవార ం కర్నూలులోని రెవెన్యూ కాలనీలో గల భరతమాత దేవాలయంలో జరిగిన సేవా సమితి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. శివరాత్రి వేడుకలు భరతమాత దేవాలయంలో వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తెల్లవారుజామున అభిషేకాలు, అర్ధరాత్రి 12గంటలకు లింగోత్సవం అనంతరం శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. అలాగే ప్రతి పౌర్ణమి నాడు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం,సంకట హర చతుర్థశి నాడు విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. దేవాలయ పరిధిలో వెలసిన శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో దాదాపు 3 దశాబ్దాలుగా ధనుర్మాస వ్రత మహోత్సవాలు వేలాది మంది భక్తుల మధ్య సంప్రదాయబద్ధంగా జరిపామని పేర్కొన్నారు. అలాగే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు



సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ అధ్యక్షులు సందడి మహేష్

సంకల్పించామని తెలిపారు. ఈ సమావేశంలో సేవా సమితి కార్యదర్శి అయోధ్య శ్రీనివాసరెడ్డి,కోశాధ్యక్షులు మల్లెల పెద్ద పుల్లారెడ్డి, సహా కార్యదర్శులు ప్రతాప్ రెడ్డి,చంద్రారెడ్డి,సభ్యులు లావణ్య,నారాయణరెడ్డి,భరద్వాజ శర్మ,సేవకులు వడ్డే రాము,అరుణ్ పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న హుండీ ఆదాయం రూ. 2.18 కోట్లు



హుండీలా ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** గత 17 రోజులలో శ్రీశైల మల్లన్నకు భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించారు. రూ.2,18,94,668 నగదు రాబడితోపాటు 152 గ్రాముల 400 మిల్లీ గ్రాముల బంగారం,2 కేజీల 150 గ్రాములు వెండి,పలు దేశాల విదేశీ కరెన్సీ ఆదాయంగా చేకూరింది.యుఎస్ఏ డాలర్లు 423,మలేషియా రింగిట్స్ 108,యూకే ఫౌండ్స్ 20,సింగపూర్ డాలర్లు 10,జింబాబే క్వచ్చాస్ 120,కెనడా డాలర్లు 50,సౌదీ అరేబియా రియాల్స్ 20,థాయిలాండ్ భట్స్ 20మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, పర్యవేక్షకులు,సిబ్బంది,శివ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న సన్నిధిలో హీరో సాయి ధరమ్ తేజ్



మల్లన్న దర్శనానికి వెళ్తున్న హీరో సాయి ధరమ్ తేజ్

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను సినీ హీరో సాయి ధర్మతేజ సోమవారం దర్శించుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద ఆయనకు అధికారులు,అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు.ప్రత్యేక పూజలు అనంతరం వేద ఆశీర్వచనలు అందించి శేష వస్త్రం,లడ్డు ప్రసాదాలు,చిత్రపటంతో సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు ఆయనతో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు. కార్యక్రమంలో సిఐ జి.ప్రసాదరావు, జనసేన శ్రీశైలం ఇన్ చార్జి అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఉల్చాలలో స్థలం విషయంలో ఉద్రిక్తత

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** తాలుక పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉల్చాల గ్రామంలో ఓ స్థలం వివాదంపై రెండు వర్గాల మధ్య సోమవారం ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకని సద్దుమణిగించారు. తాలుక పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఉల్చాల గ్రామం దగ్గరలో దాదాపు 40సెంట్ల నాపరాళ్ల గుంత ఉంది దానిని చర్చి యాజమాన్యం ఉపయోగించుకునేందుకు మొదటి నుండి ప్రయత్నిస్తుండగా గ్రామ సర్పంచ్ సాగర్ ఆద్వర్యంలో సొసైటీ ఏర్పాటు చేసి ఆ గుంతను పూడ్చేందుకు ప్రయత్నం చేస్తుండడంతో అక్కడే ఉన్న బోయ కులస్తులు గతంలో తమ పెద్దలు సంపాదించేందనని అది మాకే దక్కాలని గొడవకు దిగారు. ఇది గమనించిన తహశీల్దార్ రమేష్‌బాబు,తాలుక పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను శాంతింపచేసి దీనిని కలెక్టర్ ద్వారా పరిష్కరింపచేస్తామని తెలపడంతో రెండు వర్గాలు శాంతించాయి. అయితే దీనిపైన గత కొన్నిరోజులుగా ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకోవడం అప్పటికప్పుడు పరిష్కరించుకోవడం బట్టి చూస్తే ఎప్పటికైనా గొడవలకు దారి తీసే అవకాశాలు ఉన్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.

